ఈనాడు
తూర్పుగోదావరి
శనివారం 29 డిసెంబరు 2018 16 పేజీలు



ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు



ప్రదర్శనకు వస్తున్న విద్యార్థినులు




'ఐ లవ్ జేఎన్‌టీయూకే' వద్ద సెల్ఫీ సందడి

# అన్నిదారులూ విజ్ఞాన వీధికే...

న్యూస్‌టుడే భానుగుడి సెంటర్(కాకినాడ)

**సముద్ర నీటి మంచి నీరుగా మార్చడం... ప్రమాదాలు జరిగి వంతెనలు కూలితే రెండు నిమిషాలకే చేరుకునే మొబైల్ వంతెన.. బ్యాటరీ సాయంతో నడిచే ఈబైక్... ఇవీ విద్యార్థుల సృజనవిందు. కాకినాడ జేఎన్‌టీయూ దశాబ్ది ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన టెక్నో ఫెయిర్ రెండోరోజు శుక్రవారం ఉత్సాహంగా సాగింది. పలువురు విద్యార్థుల తమ ఆలోచనలకు పదునుపెట్టి విజ్ఞాన విందు పంచారు.**

## ఈ బైక్ డ్రైవ్ జోరుగా...



రూపొందించింది: ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల, కాకినాడ విద్యార్థులు కె.సాయి తేజ, ఎ.చరణ్ బాబిష్

ఏం చెప్పారంటే: ప్రస్తుత పరిస్థితులలో ప్రయాణం చేయాలంటే వాహనం తప్పనిసరి. ఒకపక్క పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ నేపథ్యంలో కేవలం రెండు గంటల ఛార్జింగ్‌తో 40 నుంచి 50 కిలోమీటర్ల ప్రయాణం చేసేలా ఈ-బైక్‌కు వీరు రూపకల్పన చేశారు. వాహన వేగం గంటకు 65 నుంచి 70 కిలోమీటర్లు ఉండేలా చేసి, 48 వాల్ట్స్ బ్యాటరీ, 2000 వాట్ మోటర్, చైన్ డ్రైవ్, డిజిటల్ ఇండికేటర్‌తో ఈ బైక్‌ను తయారుచేశామని, దీనికి రూ.40 వేలు వెచ్చించామని తెలిపారు. మరింత మైలేజ్ ఇచ్చేలా వాహనాన్ని ఆధునికీకరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

## మత్స్యకారుల కోసమే...



రూపొందించింది: ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, సూరంపాలెం విద్యార్థులు జె.ధనశేఖర్, సీహెచ్.వంశీకృష్ణ, జి.సింహాద్రి

ఏం చెప్పారంటే: సముద్రంలో రోజుల తరబడి మత్స్యకారులు వేట కొనసాగిస్తారు. అలాంటి సమయంలో తాగునీటి సమస్య ఇబ్బందుల్లేకుండా సముద్ర ఉప్పు నీటిని మంచినీరుగా మార్చే వెర్టికల్ విక్ స్కేర్ పిరమిడ్ సోలర్ సిస్టమ్‌ను వీరు తయారు చేశారు. సోలర్ సాయంతో సూర్యరశ్మిని వినియోగించుకొని ఈ ప్రయోగం పనిచేస్తోంది. అద్దాల పిరమిడ్ సూర్య కిరణాలను గ్రహించడం ద్వారా ప్రక్రియ పనిచేస్తోంది. కేవలం రూ.3వేలతో మత్స్యకారులు ఇది అందుబాటులోకి తేవచ్చన్నారు.

## మొబైల్ వంతెన నిమిషాల్లో పునః నిర్మాణం



రూపొందించింది: వి.ఆర్.సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల, విజయవాడ విద్యార్థి

ఏం చెప్పారంటే: దేశ సైనికులు ఒకచోట నుంచి మరో చోటకు వెళ్లే ప్రాంతాల్లో కాలువలు, వాగులు ఉంటాయి. అలాంటి సమయాల్లో వంతెన నిర్మించాలంటే చాలా శ్రమతో కూడిన పని, అందుకు అనువుగా ఉండేందుకు మొబైల్ ఫోల్డింగ్ వంతెన ప్రాజెక్టును రూపొందించాడు. తుపాన్లు వచ్చినప్పుడు, వంతెనలు కూలిపోయేచోట రాకపోకలను కొనసాగించడానికి ఇది చాలా దోహదపడుతుందన్నాడు. వంతెన అవసరమైన చోటకు ఒక హెవీ ట్రక్కులో చేరుకొని, రిమోట్ సాయంతో ఈ మొబైల్ వంతెన ఏర్పాటును కేవలం అయిదు నిమిషాల్లో పూర్తిచేయవచ్చని విద్యార్థి చెప్పాడు.



## సాంస్కృతిక సంబరం

దశాబ్ది వేడుకలో భాగంగా అలూమ్ని ఆడిటోరియంలో సాయంత్రం జేఎన్‌టీయూకే అనుబంధ కళాశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఫ్యాషన్ షోతో కట్టిపడేశారు. సంప్రదాయ నృత్యాలు, టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు వివిధ గీతాలకనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

